
సాక్షి గుంటూరు

ఆదివారం । 28 । మే । 2023



అంతర్‌రాష్ట్ర నేరస్తుడు అరెస్టు

కంకిపాడు: గుంటూరుకు చెందిన అంతర్‌రాష్ట్ర నేరస్తుడు చెరుకుమల్లి విశ్వనాథ రఘురాంను కంకిపాడు పోలీసులు అరెస్టు చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 520.60 అడుగుల వద్ద ఉంది. ఇది 150.3730 టీఎంసీలకు సమానంగా ఉంది.

రోహిణి సెగలు



రోహిణి కార్తెలో భానుడు ప్రతాపం చూపుతున్నారు. సెగలు కక్కుతున్న ఎండలకు జనం అల్లాడిపోతున్నారు. శనివారం వడగాడ్పుల తీవ్రతకు అత్యవసర ప్రయాణాలు చేసే వారు తలకు, ముఖానికి రక్షణగా తువ్వాళ్లు, రుమాళ్లు కట్టుకున్నారు.

న్యూస్‌రీల్

అమరేశ్వరుని సేవలో హైకోర్టు జడ్జి రామకృష్ణప్రసాద్



అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరున్ని హైకోర్టు న్యాయమూర్తి జి.రామకృష్ణప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. తొలుత హైకోర్టు న్యాయమూర్తి జి.రామకృష్ణప్రసాద్‌ను ఆలయ అధికారులు, అర్చకులు దేవాలయంలోకి ఆహ్వానించారు. అమరేశ్వరునికి అభిషేకాలు, బాలచాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు న్యాయమూర్తి రామకృష్ణప్రసాద్‌కు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలతోపాటు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆయన వెంట సత్తెనపల్లి జడ్జి ఎండీ గౌస్, హుస్సేన్‌లతోపాటుగా, పోలీసుశాఖ సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ వాల్యూయేషన్

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభం కానుందని ఆర్‌ఐఓ జి. సునీత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలో ఆదివారం సంస్కృత సబ్జెక్టుకు సంబంధించిన విధుల్లో నియమితులైన అధ్యాపకులు హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా జూన్ ఒకటో తేదీ నుంచి ఇంగ్లిష్, తెలుగు, మ్యాథ్స్, సివిక్స్, బోటనీ సబ్జెక్టులు, జూన్ 3వ తేదీ నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్, జువాలజీ, కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులకు మూల్యాంకన ప్రక్రియ ప్రారంభం కానుందని వివరించారు.

పరీక్షలకు 29,603 మంది హాజరు..

శనివారం జరిగిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 29,603 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ సంవత్సర పరీక్షలకు దరఖాస్తు చేసిన 25,548 మంది విద్యార్థులకు 23,467, ద్వితీయ సంవత్సర పరీక్షలకు దరఖాస్తు చేసిన 6,675 మందికి 6,136 మంది హాజరయ్యారు. ఫస్టియర్ పరీక్షల్లో మాచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో రెండు చొప్పున మాల్ ప్రాక్టీసు కేసులు నమోదయ్యాయి. సీనియర్ ఇంటర్ పరీక్షల్లో చిలకలూరిపేటలోని ఏఎంజీ జూనియర్ కళాశాలలో రెండు కేసులు నమోదు చేశారు.

బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ శ్రీనివాసరావు



నగరంపాలెం: జిల్లా లా అండ్ ఆర్డర్ (ఎల్ అండ్ ఓ) అదనపు ఎస్పీ (ఏఎస్పీ)గా కె.శ్రీనివాసరావు శనివారం మంగళగిరి ఏఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఏఎస్పీల బదిలీల్లో ఆయనను గుంటూరు ఎల్అండ్‌ఓ ఏఎస్పీగా బదిలీ చేసిన విషయం విదితమే. ఆయన 2012లో డీఎస్పీగా ఎంపికై , రాయలసీమ ప్రాంతంలో, విజయవాడ ఏడీసీపీ టాస్క్‌ఫోర్స్‌లో విధులు నిర్వహించారు. అనంతరం ఏఎస్పీ ఉద్యోగోన్నతి పొంది, గుంటూరు జిల్లా (లా అండ్ ఓ) ఏఎస్పీగా బదిలీయ్యారు. జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లో జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

జిల్లా ఎస్పీని కలిసిన విజిలెన్స్ ఎస్పీ

డీపీఓలో జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌ను రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందించారు.





‘పట్టా’ భిషేకం

అమరావతిలో పేదల పండుగ కొనసాగింది. ఇళ్ల పట్టాల పంపిణీ జోరుగా సాగుతుండడంతో లబ్ధిదారులు ఆనంద సాగరంలో మునిగితేలుతున్నారు. శనివారం పెనుమాకలో జాయింట్ కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే ఆర్కే పట్టాల పంపిణీలో పాల్గొనగా, మందడం లే అవుట్‌లో ఎంపీ నందిగం సురేష్, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి పాల్గొని పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.

పండుగలా పట్టాల పంపిణీ

- చివరి పట్టా పంపిణీ వరకు విశ్రమించం
- టీం ఎఫెర్ట్ వల్లే సీఎం సభ సక్సెస్
- సాక్షి ప్రతినిధితో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

సాక్షి ప్రతినిధి, గుంటూరు: జిల్లాలో లబ్ధిదారులకు చివరి పట్టా అందించే వరకూ పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ ఒక చారిత్రక ఘట్టానికి జిల్లా వేదిక అయినందుకు, అది విజయవంతంగా జరిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. శనివారం నుంచి అన్ని లేఅవుట్లలో లబ్ధిదారులకు పట్టాలు అందచేయడం, వారిని వారికి కేటాయించిన ప్లాట్లలో నిల్చోబెట్టి ఫొటోలు తీసి జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఉదయం కూడా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. జిల్లాలో 11 లేఅవుట్లలో 23,762 మందికి పట్టాలు ఇస్తున్నామన్నారు. ప్రతి లేఅవుట్‌కు ఒక డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వల్ల సకాలంలో పనులు పూర్తి చేయగలిగామన్నారు. ఈ ప్రక్రియలో 120 మంది సర్వేయర్లు, 120 మందికిపైగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సబ్ కలెక్టర్, ఆర్‌డీఓ, మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పీడీ డీఆర్‌డీఏ, పీడీ డ్వామా, ట్రైనీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారు చాలా కష్టపడి పని చేశారన్నారు. జిల్లాలోని అందరు అధికారులు స్వచ్ఛందంగా కష్టపడి పని చేయడం వల్లే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యిందని, అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి సభ సజావుగా జరిగేందుకు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బంది, డీటీసీ, అందరు రెవెన్యూ అధికారులు, ఎంపీడీఓలు, ఇతర సచివాలయ సిబ్బంది, వలంటీర్లు



అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లు చూసేందుకు కూడా ప్రతి పార్కింగ్ ప్రదేశం వద్ద జిల్లా స్థాయి అధికారిని నియమించామని, వారు బస్సుల పార్కింగ్‌తో పాటు అక్కడికి వచ్చిన వారికి టాయిలెట్ సదుపాయం, డ్రైవర్లు కూర్చునేందుకు టెంట్లు, మంచి నీటి సదుపాయం కల్పించారన్నారు. ప్రతి విషయాన్ని దగ్గరుండి పర్యవేక్షించడం వల్ల అంచనాలకు మించి వచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడగలిగామన్నారు. ఏప్రిల్ 30న సీఆర్‌డీఏ భూమిని జిల్లా అధికారులకు అప్పగించిందన్నారు. నెక్కల్లులో వంద ఎకరాలు మాత్రం ఈ నెల 15న అందించిందని, 20 రోజుల వ్యవధిలోనే జంగిల్ క్లియరెన్స్, చదును చేయడం, రోడ్లు వేయడం, డ్రైన్లు, సరిహద్దురాళ్లు వేయడం వంటి పనులు పూర్తి చేశామన్నారు. మధ్యలో రెండు, మూడురోజులు వర్షాల వల్ల ఇబ్బంది కలిగినా ముందుకు వెళ్లామన్నారు. త్వరలో ఇళ్లు కట్టించే ప్రక్రియపై దృష్టి పెడతామని కలెక్టర్ తెలిపారు.

పాలిసెట్ కౌన్సెలింగ్‌కు వేళాయె

- రేపటి నుంచి సర్టిఫికెట్ల పరిశీలన
- జూన్ ఒకటో తేదీ నుంచి కళాశాలల ఎంపికకు వెబ్ ఆప్షన్లు
- గుంటూరు, బాపట్ల, నరసరావుపేటలో హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు

గుంటూరు ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికై ఉద్దేశించిన పాలిసెట్–2023 కౌన్సెలింగ్ సోమవారం ప్రారంభం కానుంది. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారం నుంచి జూన్ 5వ తేదీ వరకు పాలిసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఆయా ర్యాంకుల వారీగా జరగనుంది.

ఇందుకోసం ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 10న జరిగిన పాలిసెట్–2023లో అర్హత సాధించిన విద్యార్థులు ఆయా తేదీల్లో ర్యాంకుల వారీగా సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంది. పాలిసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకాగోరు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.700, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.250 చొప్పున క్రెడిట్, డెబిట్‌కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించాలి. విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు గుంటూరు, నరసరావుపేట, బాపట్లలో ఒక్కొక్కటి చొప్పున మూడు హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించిన విద్యార్థులు ఈనెల 29 నుంచి జూన్ 5వ తేదీ వరకు ర్యాంకుల వారీగా ఆయా తేదీల్లో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరగనుంది. విద్యార్థులు తమ వెంట ఫీజు రసీదు, హాల్‌టిక్కెట్, ర్యాంకు కార్డు, టెన్త్ పాస్ సర్టిఫికెట్, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఓసీ విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు తీసుకురావాలని ఎంబీటీఎస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ టి.శేఖర్ సూచించారు.



హెల్ప్‌లైన్ కేంద్రంలో సర్టిఫికెట్ల పరిశీలన (ఫైల్)

ర్యాంకుల వారీగా పరిశీలన ఇలా..

- గుంటూరు శివారు నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్, నరసరావుపేటలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, బాపట్లలోని బాపట్ల పాలిటెక్నిక్‌లో సర్టిఫికెట్ల పరిశీలన జరగనుంది.
- ఆయా తేదీల్లో ర్యాంకుల వారీగా విద్యార్థులు ఏ హెల్ప్‌లైన్ కేంద్రంలోనైనా హాజరు కావచ్చు. అదే విధంగా స్పోర్ట్స్, గేమ్స్, ఎన్‌సీసీ ప్రత్యేక కేటగిరీలకు చెందిన విద్యార్థులు విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో హాజరు కావాల్సి ఉంది.
- ఈనెల 29న ఒకటో ర్యాంకు నుంచి 12వేలు, 30న 12,001 నుంచి 27వేలు, 31న 27,001 నుంచి 43వేలు, జూన్ 1న 43,001 నుంచి 59వేలు, జూన్ 2న 59,001 నుంచి 75వేలు, జూన్ 3న 75,001 నుంచి 92వేలు, జూన్ 4న 92,001 నుంచి 1,08,000, జూన్ 5న 1,08,001 నుంచి ఆపై చివరి ర్యాంకు వరకు హాజరు కావాలి.
- సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకున్న విద్యార్థులకు జూన్ 6వ తేదీ నుంచి 11వరకు వెబ్ కౌన్సెలింగ్‌లో పాల్గొని కళాశాలలను ఎంపిక చేసుకునేందుకు ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంది. కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు www.appolycet.nic.in సైట్‌కు లాగిన్ అవ్వాలి.

‘జగనన్నకు చెబుదాం’ విశిష్ట కార్యక్రమం



మాట్లాడుతున్న ఇంతియాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్

గుంటూరు వెస్ట్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఒక విశిష్టతను కలిగి ఉందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డితో కలిసి నిర్వహించిన అధికారుల సమావేశంలో ఇంతియాజ్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను గుణాత్మకంగా, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే ఇబ్బందులు తప్పవన్నారు. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ శాఖపై అధిక ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. వివిధ కారణాలతో అర్జీలు పరిష్కారం కాకపోతే అర్జీదారులకు అర్థమయ్యే విధంగా వివరించాలని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారం సంతృప్తి శాతం గతంలో 35శాతం ఉండేదన్నారు. అది 68 శాతానికి పెరిగిందని తెలిపారు. ఈ సంఖ్య మరింత పెంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలు జిల్లా అధికారులు సమన్వయంతో పరిశీలించాలన్నారు. తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ, డీఆర్‌ఓ చంద్రశేఖరరావు, మైనారిటీ సంక్షేమ శాఖాధికారి మొహమ్మద్ ఘని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి...

రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం యాత్రికులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డితో కలిసి నిర్వహించిన అధికారుల సమావేశంలో ఇంతియాజ్ మాట్లాడుతూ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులకు నంబూరు వద్దనున్న మదర్సాలో బస ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ వసతుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. హజ్ యాత్ర వచ్చే నెల 7 నుంచి 19 వరకు కొనసాగుతుందన్నారు. 1800 మంది రాష్ట్రం నుంచి వెళుతున్నారన్నారు. ప్రయాణానికి 24 గంటల ముందు యాత్రికులు నంబూరు మదర్సాకు చేరుకుంటారన్నారు. రక్షణ చర్యలతోపాటు మౌలిక వసతుల కల్పన కూడా బాగుండాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 7వ తేదీ ప్రయాణం ఉన్న నేపథ్యంలో జూన్ 5 నుంచి 19 వరకు క్యాంపులో ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

నేడు ప్లస్‌టూ స్కూళ్లలో పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

గుంటూరుఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్లస్‌టూ స్కూళ్లలో ఇటీవల భర్తీ చేయగా మిగిలిన పోస్టులను భర్తీ చేసేందుకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో పి.శైలజ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంగ్లీష్–1, మాథ్స్–2, ఫిజిక్స్–4, కెమిస్ట్రీ–4, జువాలజీ–2, సివిక్స్–2, ఎకనామిక్స్–1, కామర్స్–3 పోస్టులకు అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరులోని డీఈవో కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్వీసు రిజిస్టర్‌తో సహా హాజరు కావాలని సూచించారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అర్హత ఆధారంగా ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు.

ఈఎన్‌టీ సమస్యలకు ఆధునిక వైద్యం



అమరావతికి చెందిన షేక్ నూర్జహాన్ నాలుగు నెలలుగా చెవిలో చీము కారడం, ఇన్‌ఫెక్షన్ వల్ల తీవ్రమైన చెవి నొప్పితో బాధపడుతోంది. గుంటూరు జీజీహెచ్‌కు ఈనెల 15న చికిత్స కోసం రాగా.. ఈఎన్‌టీ వైద్యులు ఆమెను అడ్మిట్ చేసుకుని ఈనెల 20న విజయవంతంగా ఆపరేషన్ చేశారు. తన చెవి సమస్య పూర్తిగా తగ్గిపోయిందని, జీజీహెచ్ వైద్యులు సకాలంలో శస్త్రచికిత్స చేయడం వల్ల సమస్య నుంచి విముక్తి పొందినట్లు నూర్జహాన్ తెలిపారు.

- చెవి, ముక్కు, గొంతు సమస్యలకు ఉచిత వైద్యం
- రూ.8 లక్షలు ఖరీదు చేసే కాక్లియర్ ఆపరేషన్ సైతం పూర్తి ఉచితం
- ప్రతిరోజూ పదికి పైగా ఈఎన్‌టీ ఆపరేషన్లు
- గుంటూరు జీజీహెచ్‌లో కార్పొరేట్ వైద్య సేవలు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) వైద్యులు ప్రతిరోజూ మూడు ఎమర్జెన్సీ ఆపరేషన్లు, ఏడు సాధారణ ఆపరేషన్లు చేస్తున్నారు. చెవి, ముక్కు, గొంతు, సమస్యలకు, థైరాయిడ్ సమస్యలకు స్వరపేటిక సమస్యలు, లాలాజల గ్రంథుల సమస్యలకు, చెవిలో రంధ్రం ఏర్పడడం, చెవిలో ఇన్‌ఫెక్షన్లు, ముక్కులో పాలిప్స్, ముక్కు దూలం వంకరపోవడం, ట్రాన్సిల్స్ సమస్యలకు ప్రతిరోజూ అత్యాధునిక వైద్య సౌకర్యాలతో సుమారు రూ. లక్షన్నర ఖరీదు చేసే ఆపరేషన్ ఉచితంగా చేస్తున్నారు. కరోనా సమయంలో ఈఎన్‌టీ వైద్యులు ఎంతో తెగువ చూపించి, తమ ప్రాణాలు అడ్డుగా పెట్టి బ్లాక్ ఫంగస్ రోగులకు (మ్యూకర్) ఆపరేషన్లు చేసి ప్రాణాలు కాపాడారు. క్యాన్సర్ రోగులకు సైతం ఉచితంగా ఈఎన్‌టీ వైద్యులు ఆపరేషన్లు చేస్తున్నారు.

రూ.లక్షలు విలువ చేసే ఆపరేషన్లు ఉచితంగా...

కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేసే రూ. లక్షల ఖరీదు చేసే కాక్లియర్ ఆపరేషన్లు గుంటూరు జీజీహెచ్ ఈఎన్‌టీ వైద్య విభాగంలో ఉచితంగా చేస్తున్నారు. పుట్టుకతోనే వినికిడి సమస్య ఉన్న చిన్నారులకు కాక్లియర్ ఆపరేషన్ చేయడం ద్వారా వారు వినేలా చేయవచ్చు. గుంటూరు జీజీహెచ్‌లో ఇప్పటి వరకు 15 మందికి కాక్లియర్ ఆపరేషన్లు పూర్తి ఉచితంగా చేశారు. ఒక్కో చెవికి కాక్లియర్ ఆపరేషన్ చేసేందుకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం రూ. 8 లక్షలు చెల్లిస్తుంది. గుంటూరు జీజీహెచ్‌లో చిన్నారులకు రెండు చెవులకు సైతం సుమారు రూ.16 లక్షలు ఖరీదుచేసే కాక్లియర్ ఆపరేషన్లు పూర్తి ఉచితంగా చేస్తున్నారు.



ఈఎన్‌టీ వైద్య విభాగం

ప్రతిరోజూ 200 మందికి వైద్య సేవలు

ఈఎన్‌టీ ఓపీ వైద్య విభాగంలో ప్రతిరోజూ 200 మంది వివిధ రకాల ఈఎన్‌టీ సమస్యలతో బాధపడుతున్న వారు ఉచిత వైద్య సేవలు పొందుతున్నారు. ఈఎన్‌టీ వైద్య విభాగాధిపతి డాక్టర్ ఊబ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పాల శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వరూప్‌కాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సి.అరుణ్‌కుమార్, డాక్టర్ సి.అనిత, డాక్టర్ డి.రజినీకాంత్, ఇరువురు సీనియర్ రెసిడెంట్లు, 15 మంది పీజీ వైద్యులు నిత్యం అందుబాటులో ఉండి రోగులకు అత్యాధునిక ఈఎన్‌టీ వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారు. సోమవారం నుంచి శనివారం వరకు 25వ నంబరు ఓపీ విభాగంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. అత్యవసర వైద్య సేవల విభాగంలో (క్యాజువాలిటీలో) ఎమర్జెన్సీ, యాక్సిడెంట్ ఈఎన్‌టీ కేసులకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండి ఆపరేషన్లు కూడా చేస్తున్నారు.

సంవత్సరం	చికిత్స పొందినవారి వివరాలు
2019	: 53,249
2020	: 21,719
2021	: 23,532
2022	: 41,566
2023 (ఏప్రిల్ వరకు)	: 13,146

అత్యాధునిక వైద్య పరికరాలతో ఆపరేషన్లు



కార్పొరేట్ ఆసుపత్రుల కంటే దీటుగా ఈఎన్‌టీ వైద్య విభాగంలో అత్యాధునిక వైద్య పరికరాలతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో రూ. 20 లక్షల ఖరీదు చేసే మైక్రోస్కోప్ పరికరాన్ని ఈఎన్‌టీ వైద్య విభాగానికి అందజేసింది. దీనిని త్వరలోనే ప్రారంభించి సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన కాక్లియర్ ఆపరేషన్‌లను తిరిగి ప్రారంభిస్తాం. ఆడియాలజీ పరీక్షలు చేసేందుకు బేరా వైద్య పరికరం అందించి ఆడియాలజిస్ట్ పోస్టును భర్తీ చేస్తే మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం లభిస్తోంది.

– డాక్టర్ ఊబ సుధీర్‌బాబు, ఈఎన్‌టీ విభాగాధిపతి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVEING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్‌చే స్త్రీ/పు॥ లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ☏9297309612, 9347807270

వ్యానులు కావలెను

■ కావలెను: మంచి కండీషన్‌లో ఉన్న TATA 407 వ్యానులు కావలెను. 2012-2013-2014 -2015మోడల్స్ కలిగి నాలుగు వక్రాల కొట్టివ్యాన్ లేదా గూడు వ్యాన్ అయినను స్వంత వాడకము నకు కావలెను. అమ్మకము చేయదలచిన వారు వెంటనే సంప్రదించండి. ✆ 94402 66029

VEHICLE FOR SALE

■ Car for sale: 2010 Model ఇన్నోవా డీజిల్ 1,97,000 కి.మీ. తిరిగి మంచి కండీషన్‌లో ఉన్న కారు అమ్మ కానికి కలదు. Ph: 99631 33466

EDUCATION

COACHING

■ Long Term Coaching to CA Foundation along with Intermediate in Andhra Loyola College, VJA. Classes commence from 29th June 2023. Hostel facility available. Interested Students pls contact. ✆ 94927 31359

FREE COACHING

■ 10th, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివి 15 నుండి 35సం॥ల మధ్య స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, DCA, DTP, టాలీ, C, జావా, పైథాన్ ఫ్రీగా నేర్పి జాబ్స్ ఇవ్వబడును. గుంటూరు. 8639024439

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, బరాని & శ్రీనగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, స్నాటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955

■ గుంటూరు నగరంలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ ద్వారా మంచి ఆదాయం సంపాదించే సువర్ణావకాశం. ✆8222987456

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో రోడ్డు పోటు ఉన్న ప్లాట్లు కొనబడును. మార్గేజ్‌లోన్స్,హౌస్ లోన్స్, హౌస్ ప్లాన్స్ ఇప్పించబడును. హౌస్ కన్‌స్ట్రక్షన్ కూడా చేయబడును☏9848275714

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్ప తరువు, లాం, చలపతి, స్నాటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తరెడ్డిపాలెం, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■ హైదరాబాద్ హయత్‌నగర్ కుంట్లూరు ప్రాంతంలో ప్లాట్లు డైరెక్ట్ ఓనర్స్ నుండి కొనబడును. 9030110144

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No : 09/2017/G ఓపెన్ ప్లాట్స్ సెంట్ 2లక్షలు మాత్రమే స్పాట్ రిజి. & సులభ వాయిదా పద్ధతి కలదు. 8827894789

■ గుంటూరు కార్పొరేషన్ లిమిట్స్ ఆనుకొని బుడంపాడు-తెనాలి హైవేకి 100మీ దూరంలో అతి తక్కువ ధరలో నిర్మాణానికి అనువైన ప్లాట్స్ అమ్మకానికి కలవు. 8374356055

■ విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 6281494079

COMMERCIAL SALE

■ గుంటూరు 1టౌన్, 2టౌన్‌లో కమర్షియల్ బిల్డింగ్ కోసం సంప్రదించండి. 6304730866

FLAT FOR SALE

■ తెనాలి రైల్వేస్టేషన్ అతి సమీపంలో 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9290088511

■ గుంటూరు నల్లపాడురోడ్డు, సీతారామనగర్‌లో చిల్డ్స్ Mansion అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.308, 2BHK, 1160 SFT ఉత్తరం ఫేసింగ్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును☏9494308651

■ గుంటూరు భాష్యం మెయిన్‌క్యాంపస్ దగ్గర రింగు రోడ్డు BSNL ఆఫీసు ప్రక్కన మయూరి డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు డబుల్ బెడరూమ్ ఫ్లాట్ నం 305 అమ్మకానికి కలదు. 9949929022, 9949400816

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ వర్షిక నివాస్ : ఇన్నర్‌రింగ్ రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 L తో అమ్మబడును. 9848110543, 7093609070

■ గుంటూరు సాయిబాబా రోడ్, నార్నె టవర్స్ దగ్గర శ్రీ విష్ణు అపార్ట్‌మెంట్‌లో 2,400చ.అ.ల 3BHK ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్(తలుపులు, కిటికీలు మొత్తం టేక్ వుడ్ పాలిష్, ఏ.సి, గీజర్, చిమ్నీ, ఆక్వాగార్డ్, ఫ్యాన్స్, ప్రొఫైల్ లైట్స్ మొదలగు సదుపాయాలతో మొత్తం 5ఫ్లోర్లు, ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. సంప్ర ॥ 9848446754, 9848333996.

■ 1525 Sft 3 BHK Flat, East Facing with Car Parking, Dwaraka Nagar 1st Line, Guntur. Ph : 98661 81235

HOUSE FOR SALE

■ హరిప్రియ గంగ కన్స్ట్రక్షన్స్ గుంటూరు, గోరంట్ల నందు తూర్పు బజార్, దాది పావయ్యనగర్ 1వలైను లో 120గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు పడమర ఫేసింగ్ అమ్మకమునకు కలదు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర॥ 9948557213

■ గుంటూరు-నల్లపాడు-అంకిరెడ్డిపాలెం రోడ్‌లో సాయిబాబా గుడి దగ్గర సుదీర్ఘ అనుభవం కలిగిన బిల్డర్ చే 150, 170, 180 చ.గ.లలో ఇండిపెండెంట్ హౌసెస్,విల్లాస్ కట్టించి ఇవ్వబడును. 9848740060

■ గుంటూరులోని గౌతమి నగర్ 1వలైను నందు 452గజాలలోని 3స్టేర్ బిల్డింగ్ 24గం॥లు వాటర్ అన్ని సౌకర్యములతో ఇల్లు అమ్మకమునకు కలదు. మ॥ 12గం॥ తరువాత సంప్ర॥ 9490055584

■ 100 గజాల ఉత్తరం ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ 2 BHK, G+1 కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. సాయికృష్ణనగర్ 2వ లైన్, IPD కాలనీ, గుంటూరు. 9110368407

■ GNT నెహ్రూనగర్ 1వలైను, మెయిన్‌రోడ్ నందు నార్త్‌ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్, 2 పోర్షన్లు, 3ఫ్లోర్స్, 150 Sq. Yards, Plot size 27x50, అద్దెలు-38000 వచ్చు బిల్డింగ్ అమ్మబడును☏6281532106, 8074205471

■ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో యాక్సిగ్నేటెడ్ స్కూటీ దగ్గరలో 144 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు, ఖాళీ స్థలములు అమ్మకమునకు కలవు. 7396704509, 7989688751

■ గుంటూరు, కోబాల్డుపేట, 1వ లైను నందు తూర్పు/దక్షిణం ఫేసింగ్ గల 300 Sq.yrds లో నిర్మించిన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 96422 12075, 63028 97116

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 176 చ.గజాల్లో 16 గదులు 4 పోర్షన్లు గల 25,000/- అద్దెలు వచ్చు 2 అంతస్తుల తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94924 33953

LAND FOR SALE

■ పంట కాల్వ & ఇళ్ళు అనుకొని ట్రిప్రియాయి ఇండస్ట్రీస్ & ఫామ్‌హౌస్ నిర్మాణానికి అనుకూలంగా పొన్నూరు రోడ్డులో పొలాలు, ప్లాట్లు, స్థలాలు, అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ ఐద్యుత్రి☏8688139502, 9494238798

AGRI LAND FOR SALE

■ గుంటూరు - నరసరావుపేట రోడ్ ఫేసింగ్‌తో వేములూరిపాడు గ్రామం వద్ద 3 ఎకరాల 33 సెంట్లు క్రషర్ పెట్టిన పొలం అమ్మబడును☏9030116616

PLOT FOR SALE

■ రేపల్లె పట్టణంలోని గరువురోడ్‌కి దగ్గర్లో తూర్పు ఫేస్ కలిగి వాస్తుకి అనుగుణంగా వుండి అన్ని వసతులతో కూడిన 4సెంట్ల స్థలం అమ్మబడును. 8185890387

■ గుంటూరు మారుతినగర్ 2వలైను చ॥గ॥ (40x52.5) తూర్పు ఫేస్ ఖాళీ స్థలం, మంచి నీటి గ్రౌండ్ వాటర్ గల స్థలం అమ్మబడును. 9866706255, 9030998898

■ స్పెషల్ ఆఫర్! కస్టమర్ బెనిఫిట్ కోసం! బై వన్ గెట్ వన్-ఫ్రీ. చి.పేట॥ గవర్నమెంట్ అప్రూవ్ ఇంటి స్థలాలు, జనరల్ రేటు చ.గ.4500/- బైవన్ గెట్ వన్ రేటు 7000/- కొద్దిప్లాట్లు కలవు. 9390037605

■ వినుకొండ హైవేను ఆనుకొని ఉన్న శ్రీ భ్రమర జెనిత్ సిటీ, 150ఎకరాల DTCP మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో తూర్పు మరియు తూర్పు -ఉత్తరం ఫేసింగ్‌లో రీసేల్ ఓపెన్ ప్లాట్లు రీజనబుల్ ధరలో అమ్మకమునకు కలవు. 9949170170

■ గుంటూరు పట్టుగుంట మండి హైవే పైపు 3కి॥ 80 అడుగుల VIPమెయిన్‌రోడ్డు Bosemu ఎదురు తక్షణమే ఇంటి నిర్మాణమునకు అనువైన 171చ॥గ॥ (56.90x27.06) ఉత్తరఫేసింగ్ స్థలము అమ్మకమునకు కలదు☏9849590024

■ గుంటూరు పట్టుగుంట కోదండరామయ్యనగర్ 3వలైను దక్షిణం ఫేసింగ్ 250 చ॥గ॥(45x50) స్థలము అమ్మకమునకు కలదు. తక్షణమే ఇల్లు కట్టుకునే విధంగా ఉన్నది☏9494600279

■ గుంటూరు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో అభినందన శ్రీ శైలం కాలనీ రోడ్‌కి 504చ॥గ॥ స్థలం అమ్మబడును. 9052365959

■ గుంటూరు, బ్రాడీపేట 4/21 లైన్‌లో 300 గజాలు పడమర ఫేసింగ్ గల స్థలం మరియు పుల్లడిగుంటలో ఎ 5.86 సెంట్లు గల స్థలం అమ్మకం కలదు. 9440281016

■ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ బుడంపాడు కాలువ ప్రక్కన ఇళ్లకు దగ్గరలో ఉత్తరం, పడమర కార్నర్ బిట్ 528 చ॥గ॥ ప్లాటు అమ్మబడును.చ॥గ॥4500పో.8886222216

■ మెడికల్ కాలేజ్ హాస్టల్ పక్కన ముత్యాల్ రెడ్డి నగర్ ఎదురుగా ఇళ్ళ స్థలాలు అమ్మకానికి. ఫోన్ : 8074212919

■ గుంటూర్ మిర్చి యార్డ్ దగ్గర "శ్రీరామ్ నగర్" మెయిన్ రోడ్ ఆనుకొని 450చ॥గ॥ (40X100) ఉత్తరం దక్షిణం గల కమర్షియల్ స్థలం అమ్మకం. సంప్ర: 9397176039.

■ 25 సెంట్లు భూమి 4 లక్షలు మాత్రమే. ప్రకాశం జిల్లా, పొదిలి - కనిగిరి పరిసర ప్రాంతాలలో మెయిన్ రోడ్ ఫేస్ వెంచర్ నందు, ఫ్రీ రిజిస్ట్రేషన్ & పట్టాదారు పాసు బుక్ కూడా ఇప్పించబడును. ఫోన్ : 98669 86796

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

TOLET COMMERCIAL

■ గుంటూరు అరండల్‌పేట 9/2 విశ్వతేజ అపార్ట్‌మెంట్ నందు 1 ఫ్లోర్‌లో G-4 2B/R ఫ్లాట్ ఉత్తర ఫేసింగ్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 98484 77660

■ గుంటూరు సిటీలోని కొరిటిపాడు కోళ్ళఫారం సెంటర్‌లో అన్ని వసతులతో కూడిన కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. 9441128358, 9441411011

■ Commercial Floor (First Floor) North East 1800 / 900 SFT 14/1 arundelpet , Guntur , Contact: 9182092534

LEASE / SALE

■ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనోప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

LEASE / RENT

■ గుంటూరు నాజ్‌సెంటర్ నందు అన్ని సౌకర్యములు గల 10000 Sft కల్గిన హాస్పిటల్ లీజుకు/అద్దెకు ఇవ్వబడును. Cont ☏9052191411

TOLET

■ గుంటూరు కోబాల్డ్‌పేట మెయిన్‌రోడ్డు నందు జగన్‌మోహన్ రైస్‌మిల్ దగ్గర 1వఫ్లోర్ నందు 2 పోర్షన్ / 2BHK పడమరఫేసింగ్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును☏9704253914

SERVICES

■ కేవలం నెలకు 329/- రూ॥ లకే BSNL ఫైబర్ నెట్ కనెక్షన్ తెనాలి వారికి సంప్ర॥ 9290088511

BUSINESS OFFER

■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా అప్పాయింట్ చేస్తున్నాము. ఫోన్ : 9092892403

■ 50వేల నుండి గరిష్ఠంగా 5 లక్షల పెట్టుబడితో జీరో రిస్క్ ప్రారంభించి 25 వేల నుండి 1 లక్షపైబడి ఆదాయాన్ని ఆర్జించండి. ఉచిత సెమినార్ లోపాల్గొనేందుకై వాట్సాప్ 6309527444

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్ 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా LVRక్లబ్‌ప్రక్కన,GNT.9866222717,9848183887

HEALTH CARE

■ రవి కార్డియాక్ & డయాబెటిక్ కేర్ సెంటర్, పొన్నూరు. గుండెజబ్బులు, జ్వరము, పురుగుమందు, పాముకాటు, స్త్రీల సమస్యలు, I.C.U, వెంటిలేటర్స్, Echo ఫార్మసీ, ల్యాబ్, OP ఉ॥ 8 గం॥ నుండి కార్డియాలజీ OP సోమ, బుధ, శుక్ర. 7207370180, Ambulance: 9704005005

ఆయుర్వేదం

■ ఉబ్బసం, ఆయాసం, మూత్రపిండాలు పనిచేయక డయాలసిస్ చేయుచుండువారు డయాలసిస్ లేకుండా రక్తంలో క్రియాటిన్ శాతం తగ్గదానికి మనం రోజు తినే మూలికలతో శాశ్వత నివారణ. 9848415615

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ రెడ్డి/వయస్సు 39/ ఎత్తు 5.5 సొంత ఇల్లు మరియు అగ్రికల్చర్ ల్యాండ్ వృత్తి ఫ్లవర్ డెకరేషన్స్ (రావాస్) గల వరునికి వధువు కావలెను. కుల పట్టింపు లేదు. 8121312718, 7358654515

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావణ్య పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978672824, 9848131213

TOURS & TRAVELS

■ శ్రీరామ మోహన ట్రావెల్స్ వారి చార్‌ధామ్ యాత్ర 02-06-2023 న 24 రోజులు. టిఫిన్, భోజనం, వసతి ఏర్పాట్లు. అన్నవరం, పూరి, గయ, కాశి, ఢిల్లి, బదరి వెళ్లి & చార్‌ధామ్ యాత్ర. కుమారి 96408 54757

WANTED

■ Vodafone Idea Store గుంటూరు నందు CSEగా పనిచేయుటకు అనుభవం గల 29సం॥ లోపు డిగ్రీ కలిగిన వారు కావలెను. 9885018811

■ అకౌంటెంట్ కావలెను. జీతం 15,000/- అర్హత: B.Com కంప్యూటర్స్ వయస్సు 26-45 సం॥ లోపు, దిన్నారిలోకం షోరూమ్, గుంటూరు. సంప్ర॥ 6300435839

■ Experienced Accountants for Association with Fluency in English Correspondency with 2yrs.exp. work at Guntur. Cont: 9985348845

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు మేనేజర్‌గా పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి మాత్రమే. జీతం: 12,000. సం॥ 7794946666

■ గుంటూరు బ్రాడీపేట, 2వలైనులోని ప్రముఖ కోచింగ్ సెంటర్ వారికి డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవం ఉన్న లేడీ రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 9110588884

■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవంను బట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించండి. 8639838655

■ తెనాలి, బాపట్ల డిపోల్లోని నాన్ ఏసి స్లీపర్ బస్సులకు అటెండర్లు కావలెను. అర్హత: 10th క్లాస్, జీతం నెలకు 15వేలు. 9381371613, 9298552723

■ రేపల్లె దగ్గరున్న భారత్ పెట్రోల్ బంక్‌లో ఫుల్ టైం & సాయంత్రం 6pm to 10pm సమయాల్లో పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ శిక్షణ ఇవ్వబడును. 9246164672

■ తెనాలిలోని శ్రీవత్స సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు 3-5ఏళ్ల అనుభవం కలిగిన ICU స్టాఫ్, GNM & B.Sc నర్సింగ్ స్టాఫ్ & ఆర్థోపెడిక్ థియేటర్ అనుభవం కలిగిన OT టెక్నిషియన్ కావలెను. 8500188108, 9110301856

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ వార్డ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సెల్ : 9704727202, 8367406999, 9553219475

■ Wanted Reception / Computer Operator Salary:10-15k, Qualifications, Computer knowledge. Speaking English / Hindi / Urdu. Interview on : 28-05-23 10.00am- 2.00pm. Venue: SBA & Co.5/3. Royalacafe above. Arundelpet, Guntur. Ph: 8500053090/ 8985689991

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99503

■ ఉచితంఎలక్ట్రీషన్,కంప్యూటర్,English(Male) (3నెలలు) నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత హాస్టల్ & భోజనం, Age: 18-30సం॥ లోపు, Q:SSC,ITIపైన ✆ 9133444985/86/88/89

■ Teachers required to teach nursery to 10th class. for all subjects. regular and IIT foundation. Salary is not a constraint for the deserving candidates. Aaditya IIT. Choutapayapalem. rajupalem mandalam. 8522999798

■ గుంటూరు కొత్తపేట నందు మా ఇంటి వద్దకు వచ్చి గిటార్ నేర్పించుటకు టీచర్ కావలెను. 9063337983

■ కార్తికేయ హోమ్ & పేషెంట్‌కేర్ సర్వీసెస్ AP & TS నందు వృద్ధులను, పేషెంట్లను 24గం॥ చూసుకొనుటకు M/F కావలెను. Sal:18K☏8367494367, 9912348177

■ Wanted trained, experienced and graduate lady teachers for LKG to 7th class. Shiny kids, Vidya nagar, Guntur☏8790445999

■ మా ఆఫీసులో పనిచేయుటకు Tally with GST లో అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను. అర్హత: BCom (General) బ్రాడీపేట, గుంటూరు☏9440652636

■ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. JM గ్రాఫిక్స్, ఆంజనేయ స్వామి గుడి ఎదురు, తూనుగుంట్ల వారి వీధి, లాలాపేట, గుంటూరు☏9100676494

■ మంగళగిరిలోని విజయ్ హోమ్‌ఫుడ్స్ నందు మార్కెటింగ్ చేయుటకు యువతీ/ యువకులు కావలెను. మంచి జీతం+ ఉచిత వసతి+భోజనం☏7382712318

■ తెనాలిలోని ప్రముఖ కాలేజి హాస్టల్‌లో గర్ల్స్‌కు లేడీస్ ఇంచార్జ్ & బాయ్స్‌కు జెంట్ ఇంచార్జ్‌లు వేర్వేరుగా కావలెను. ఆసక్తిగల వారు నం॥ వైష్ణవి Jr. కాలేజ్, తెనాలి. 9290789284

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్స్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు సంప్ర॥ 9381273113, 8179714596

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్ ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిటింగ్ ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 6302029437

■ మా కంపెనీ గురించి అడ్వర్టైజ్‌మెంట్ చేయ డానికి M/F 18-30సం॥లోపు వారు కావలెను. జీతం: 12,000/- ఉచిత భోజన వసతి కలదు. 8886889708, 8581105827

■ గుంటూరు సిటి పరిధిలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥ డ్యూటీ/26రో॥ అ: 10th పాస్, PF & ESI, జీ: 12,000/-, సెక్యూరిటీ మేనేజర్. సంప్ర॥ 9398094911, 7416323730

■ ప్రముఖ కాలేజి నందు వాచ్‌మెన్‌గా పని చేయుటకు భార్య భర్తలు కావలెను. వసతి కల్పించబడును. జీతం పనిని బట్టి 10.000/- నుండి 12000/- వరకు ఇవ్వబడును. 8978480430

■ శారదా హైస్కూల్ పర్చూరు నందు IIT ఫిజిక్స్, కెమిస్ట్రి & 3rd to 5th తెలుగు, ఇంగ్లీష్ EVS బోధించుటకు అర్హత అనుభవంగల టీచర్స్ కావలెను. సెల్: 9491477266

■ మా ఆఫీస్‌లో కంప్యూటర్ వర్క్ చేయుటకు లేడిస్టాఫ్ కావలెను. అర్హత: 10th & ఇంటర్, జీతం: 8000/- అడ్రస్: నరసరావుపేట మల్లమ్మ సెంటర్ దగ్గర. సెల్: 9246733790

■ అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్స్‌లో అనుభవం గల సైట్ సూపర్‌వైజర్స్, ఇంజనీర్ కావలెను. శివ కన్‌స్ట్రక్షన్, 4వలైను, లక్ష్మీపురం, గుంటూరు. 7989281127

■ Wanted Teachers 6 to 10th all Subjects, Computer Operator, Drawing, Receptionist and PET. Sumedha High School, Guntur-4. 9440884154

■ Wanted Lady Teachers to teach III to VII all (subjects) also wanted drawing. Lady PET Teachers.Cont:GKR High school, Pattabhipuram, 1st line☏8897682399

■ వాచ్‌మెన్, ఆయా కావలెను. శ్యామలానగర్‌లోని డాక్టర్ గారి ఇంటి వద్దర పనిచేయుటకు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా కావలెను. ఉచిత వసతి కలదు. యశ్రాస్ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. 9398281363, 9618955448

■ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్ కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 8142842888, 8712346578

■ శ్రీరామ్‌చిట్స్ ఇండియా ప్రై॥లి॥ గుంటూరు, తెనాలి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, మంగళగిరి, చిలకలూరిపేట బ్రాంచెస్ నందు పనిచేయుటకు కలెక్షన్ మరియు సిస్టమ్ ఆపరేటర్స్ మరియు మార్కెటింగ్ ఇన్‌చార్జెస్ కావలెను. Q:ఏదైన డిగ్రీ. Age: 32సం॥లోపు☏9100042855

■ పేరేచర్లలోని మా తులసి సంస్థ నందు ITI ఎలక్ట్రికల్‌కోర్స్ పూర్తిచేసిన వారికి ఉద్యోగాలు కలవు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును☏9133842223, 9666111347

■ Wanted Female HR Recruters 10 Nos. Salary: 10-15k, Qualification: Any Degree with Comp. Knowledge. Speaking English & Hindi, Interview Venue: SBA & Co, 5/3 Royalcafe Above, Arundelpet, Guntur. Ph: 8500053090/ 8985689991

■ ఆయాలు, వార్డుబాయ్స్, సేల్స్ గరల్స్ సెక్యూరిటీ గార్డులు కావలెను. మంచి జీతం కలదు. సంప్ర॥ ☏8121864625

■ గుంటూరు బ్రాడీపేట 3/7లోని ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం☏9502671169

■ A Leading Spices Export organisation in Guntur looking for male accountants with min 4 years exp. in Tally, GST & TDS. Send your resumes to canvenkataramanareddy @gmail.com ☏9550249146

■ గుంటూరులోని హాస్పిటల్ నందు లేడి రిసెప్షనిస్ట్, ANM, GNM నర్సింగ్‌స్టాఫ్ మరియు ఆయాలు కావలెను. 8801088202

■ కిరణ్ టైలర్స్ గుంటూరులో పనిచేయుటకు వాషింగ్ మరియు ఐరన్ చేయుటకు & షర్ట్స్ (Shirts) కుట్టుటకు టైలర్స్ కావలెను. 3/1 అరండల్‌పేట, గుంటూరు. సంప్ర: 9347939555

■ Star - Elevators లిఫ్ట్ కంపెనీలో టెక్నీషియన్లు కావలెను. Qul:10th, ITI డిగ్రీ వారు కావలెను. సంప్ర॥ ☏0863- 2324443, 9948084443

■ గుంటూరులో ప్రముఖ విద్యాసంస్థ ఆఫీసులో పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్స్ కావలెను. అ: ఏదీ డిగ్రీ, జీతం+ ఇన్సెంటీవ్. 9581055942, 9121475200

■ అనుభవజ్ఞులైన మెడికల్ రిప్రజెంటేటివ్స్ కావలెను. పనిచేయవలసిన ప్రదేశము: గుంటూరు, విజయవాడ. సంప్ర: ఫోన్: 93461 46747

■ SWIGGY (స్విగ్గీ)లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్ కలవు. జాయినింగ్ బోనస్2000, రీజాయినింగ్ బోనస్ : 2000 ☏ 8328232583, 8885556646

■ Wanted Teachers for KG, Social, Maths, Science 3rd to 5th. Fluency in English is must. Montessori Schools. Guntur ✆ 9849983016

■ Wanted Teachers from Nursery to X Class for all subjects, Principals, Incharges, wardens and office staff. Reputed school in Guntur. Communication skills is must ☏9032414420,9133620221

■ గుంటూరు ప్రభాత సింధూరి పాఠశాలలో వింగర్ వ్యాన్ కొరకు హైవీ లైసెన్స్ డ్రైవర్ కావలెను. జీతం : 15000+ భోనస్ ☏9030445209, 8074939492

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరులోని ఆటోనగర్ అరండల్‌పేట, లక్ష్మీపురం ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q:10th P/F వ:50సం॥లోపు☏9676107661

■ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ సప్లయర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, లిక్కర్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. భోజన వసతి సౌకర్యం ☏9573271161, 8143198968

■ Wanted Teachers: Wanted Incharge, Co-Ordinators, Nursery, LKG, UKG, Mother and Helping Teachers. Primary and High School Teachers. AAkash School, 2nd line, Pattabhipuram, Guntur☏8309880293

■ నర్సరీ నుండి 5 వరకు లేడీ టీచర్లు & లేడీ PET, లేడీ క్లర్కులు, ఆయాలు, కారు డ్రైవరు కావలెను. శ్రీవిరాస్ మోడల్ స్కూల్, 7వ లైను నెహ్రూనగర్ (MainOffice) 3వలైను,సీతారామనగర్, 1వ లైను మంగాదాస్‌నగర్, గుంటూరు. 9848099187

■ గుంటూరు సిటీలోని నగరంపాలెం & గోరంట్ల నందు సెక్యూరిటీ గార్డులు & సూ॥వైజర్స్ కావలెను. జీతం: 11000+PF+ESI & 1500+ PF+ ESI. Ph: 6304407938, 9014799522

■ Wanted Lady Teachers to Teach Nur - 5th & 6th to 10th (all subj) Lady clerk, DTP & Comp. Operator GKR High School, A.T.Agraharam, Pattabhipuram, GNT. Ph : 98850 28725, 99591 27256

■ Wanted Field Collection Executives in Narasaraopet, Chillakaluripet, Sattenapalli & guntur. Experience Prefered. Salary + Incentives. Further Details Contact : 89775 75555, 99499 72701.

■ AP&TS లలో బ్యాంకింగ్ సెక్టార్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ M/F ఆటోడ్రైవర్స్ వెంటనే కావలెను. Q:10th - డిగ్రీ. సం॥ ✆ 78938 78981, 97057 00589.

■ ప్రముఖ NMR - సంకిర్త ఇన్‌ఫ్రా ప్రై॥ L.L.P రియల్ ఎస్టేట్ సంస్థలో M/F మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Q: 7th - డిగ్రీ, జీ॥ 15000/- + ఇన్సెంటివ్స్ (20,000/- వరకు) + ట్రిప్‌లు + ఫ్రీఫుడ్ సం॥ ✆ 88744 22384

■ HYD లోని ఇంటర్ నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/-& ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 9030555366.

■ K.T.R. టెక్నోస్కూల్-కనిగిరి నందు హైస్కూల్ P.S., మ్యాత్స్, N.S., సోషల్ టీచర్లు, వార్డెన్స్ M/F, కంప్యూటర్ ఆపరేటర్, P.E.T. వాచ్‌మెన్, వంట మనుషులు వెంటనే కావలెను. సం॥ ✆ 99510 56560, 84669 50898

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont : 7032610569, 7093125169.

■ ప్రముఖ manpower supply సంస్థకి మార్కెటింగ్ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్లు, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ సిబ్బంది కావలెను. ✆ 97019 50066

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ 16K-18K విజయవాడ. ఫోన్ 9840848899, 9840528899

■ Required Services of a Well qualified and Experienced practicing Advocate in Tenali or Guntur for filing a Partition Suit under Muslim Law for the properties in Tenali. Contact 9849532637

■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544.

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 20000/- నుండి 28000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661.

■ జూన్ మొదటివారంలో అమెరికా వెళ్లుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50సం॥ వయస్సుగల ఆడమనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ఫోన్ : 9290415199

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్‌చేయండి.9573633520, 90596 33520.

■ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ దగ్గరలో UMఅపార్ట్‌మెంట్‌లోని షాపులో పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను.మంచిజీతం అనుభవం గలవారికి ప్రాధాన్యత☏9440472229

■ Wanted Teachers (CBSE), NEET & JEE Faculty, S:12-15 Lakhs, Exp.Candidates, Send C.V.Mail ID:dheeranchinnamalai schoolresume@gmail.com, Dheeran Chinnamalai School & Krishnagiri (Dist), Tamilnadu, ✆ +91 94428 82228.

■ Site Engineer (5Y.Exp.), Site Accountant (3Y.Exp.) with Construction Field Exp., CNR Infratech, Tirupati, W-no. 7386252227, cnrinfratech18@gmail.com

■ ప్రముఖ ఎయిర్ కంప్రెస్సర్స్ కంపెనీ నందు పని చేయుటకు * సేల్స్ ఇంజనీర్స్ * సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. వెంటనే సంప్ర: ✆ 98481 13083, 77805 26322 Mail: coastguru@gmail.com

FACULTY TEACHERS

■ English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu Inst: Cont.9248481331

సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించాలి

కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంలో భాగంగా చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో అధికారుల సమావేశం శనివారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక చేయూతతో పాటు శాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ప్రాజెక్ట్‌లో 10 శాతం పెట్టుబడి పెడితే 90 శాతం బ్యాంకు రుణంగా అందిస్తారన్నారు. బ్యాంకు రుణంలోనూ 35 సబ్సిడీ లభిస్తుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు రుణాలు త్వరగా వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖాధికారి సుజాత, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం జి.శరత్, మెప్మా పీడీ వెంకట నారాయణ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

డీఎంహెచ్ఓ శ్రావణ్‌బాబు

గుంటూరు మెడికల్: మెరుగైన వైద్యసేవలందించేందుకు నర్సింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం ద్వారా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో పనిచేస్తున్న మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు ఈనెల 22 నుంచి ఫస్ట్ ఎయిడ్‌పై ఇస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. గుంటూరు వైద్య కళాశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి డీఎంహెచ్ఓ హాజరయ్యారు. ఆరు రోజులపాటు నర్సింగ్ సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న మెలకువలను ఉపయోగించి ఆరోగ్య కేంద్రాలకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ జవ్వాది విజయలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గ్రామీణ పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీలి ఉమాజ్యోతి మాట్లాడుతూ మాట్లాడారు. ఎనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ పోలయ్య మాలిక్యూల్స్ ద్వారా ఫస్ట్ ఎయిడ్ ఏవిధంగా చేయాలనే విషయాలపై వివరించారు. కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకళ, డాక్టర్ గిరిధర్ పాల్గొన్నారు.